# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

శుక్రవారం 8 మార్చి 2024


## వైకాపా, టీడీపీ, జనసేనలు బీజేపీకి బానిసలు

### - ప్రాంతీయ పార్టీలవి ఉడత ఊపులే : తులసిరెడ్డి



**వేంపల్లె, మార్చి 7, ప్రభాతవార్త**

రాష్ట్రానికి చెందిన ప్రాంతీయ పార్టీలు వైకాపా, టీడీపీ, జనసేనలు బీజేపీకి బానిస పార్టీలు, కీలుబొమ్మలని 20 సూత్రాల అమలు కమిటి మాజీ చైర్మన్ డాక్టర్ ఎన్. తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రానికి బీజేపీ నంబర్1 ద్రోహి అన్నారు. ప్రత్యేకహోదాకు పంగనామాలు పెట్టిందని, రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీకి తిలోదకాలిచ్చిం దన్నారు. కడప జిల్లాలో స్టీలు ప్లాంటుకు స్వస్తి పలికిం దన్నారు. దుగ్గరాజపట్నం ఓడరేవు ఊసేలేదన్నారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు కాలేదు, విశాఖ ఉక్కు కర్మా గారాన్ని అమ్మాలని చూస్తోందన్నారు. రాష్ట్రం లో బీజేపీకి ఏ మాత్రం బలం లేదన్నారు. ఒక్క ఎమ్మెల్యే కానీ, ఒక ఎంపీ కూడా లేరన్నారు. బీజేపీ తో ఒకవైపు టీడీపీ, జనసేనలు డ్యాన్సులు చేస్తుండగా మరోవైపు జగన్ పార్టీ బీజేపీతో డ్యూయట్‌లు పాడుతోందన్నారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో దుష్ట చతుష్టయ పార్టీలైన బీజేపీ, వైకాపా, టీడీపీ, జనసేనలను ఓడించి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిం చాలని తులసిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షులు ధ్రువకుమార్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, వేంపల్లె మండల శాఖ అధ్యక్షుడు నరసింహారెడ్డి, బద్రి, రాఘవయ్య, అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, రవి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఆప్కాబ్ అద్వితీయమైన ప్రగతిని సాధించింది



**ప్రొద్దుటూరు, మార్చి 07, ప్రభాతవార్త**

ఆప్కాబ్ అద్వితీయమైన ప్రగతిని సాధించింది. వ్యాపార లావాదేవీల్లో 40వేల కోట్ల టర్నోవర్‌ను చేరుకోవడం ఆప్కాబ్ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం. అదికూడ ఒక మహిళా చైర్ పర్సన్ సారధ్యంలో పూర్తి స్థాయిలో పారదర్శకంగా, అవినీతి కి, స్వాలాభాపేక్షకు తావు లేకుండా ఆప్కాబ్‌ను నిర్వహించడం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా సర్వత్రా హర్శం వ్యక్త మవుతోంది. మహిళా దినోత్సవం జరుపుకుంటున్న సంధర్భంలో ఈ 40వేల కోట్లు మైలు రాయిని చేరుకోవడం ఈ అంశం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఉమెన్స్ డే సంధర్భంగా ఆప్కాబ్ సాధించిన ఈ ప్రగతిని పురస్కరించుకొని విజయవాడ ఆప్కాబ్ ప్రధాన కార్యాలయంలో చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. నేవి లెఫ్టినెంట్ కమాండెంట్ ఇశ్వర్యను ఈ సంధర్భంగా సత్కరించారు. ఆప్కాబ్ ఈ స్థాయికి చేరుకోవడానికి అన్ని విధాలుగా చేయూత నిచ్చి ప్రోత్సహించి ముందుకు నడిపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఈ సంధర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంలో సహకరించిన నాబార్డ్ ప్రతినిధు లకు, సహకార శాఖకు, ఆప్కాబ్ అధికారు లకు, సిబ్బందికి ప్రతి ఒక్కరికి ఈ సంధర్భంగా చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఆప్కాబ్‌ను మరింత ముందుకు తీసుకువెళ్లి, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులను అందుకు అనుగుణంగా పనిచేసే ప్రాధమిక సహకార సంఘాలను కూడ మరింత బలోపేతం చేస్తామని మల్లెల ఝాన్సీరాణి తెలిపారు.

## అవకాశం ఇవ్వండి

# రాయచోటి రూపురేఖలు మారుస్తా

### సుడిగాలి ప్రచారంలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి





**రాయచోటిటౌన్, మార్చి 7, ప్రభాత వార్త :**

రాయచోటి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యేగా గెలుపునకు ఒక్క అవకాశం ఇవ్వమని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఓటర్లను కోరారు. రాయచోటి పట్టణం 6,7 వార్డుల్లో గురువారం రాంప్రసాద్‌రెడ్డి సుడిగాలి ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. పలు చోట్ల మైనార్టీ సోదరులు రాంప్రసాద్‌రెడ్డికి సత్కారం చేశారు. వైసిపి ప్రభుత్వం హయాంలో ధరల పెరుగుదల అన్ని రకాల వస్తువుల పెరుగుదల వల్ల మధ్యతరగతి ప్రజలు నలిగిపోతున్నారన్నారు. ప్రచారంలో మాజీ కౌన్సిలర్ అతావుల్లా ఖాదర్, హుసేన్, మహబూబ్‌బాషా, ఖాదర్‌బాషా, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

**నౌషాద్‌ను పరామర్శించిన రాంప్రసాద్‌రెడ్డి**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో సద్దలగుట్టపల్లి చెందిన నౌషాద్‌ను రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గురువారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. నౌషాద్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**రాముడితో చర్చించిన రాచపల్లి టిడిపి నాయకులు**

రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం రామాపురం మండలం రాచపల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డితో ముఖాముఖి చర్చించారు. తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని తాను అన్ని వేళలా మీకు అండగా ఉంటానని నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని రాంప్రసాద్‌రరెడ్డి భరోసా ఇచ్చారు.

**మెకానిక్ సోదరుల సమస్యలు పరిష్కరిస్తా**

పట్టణంలో గురువారం మెకానిక్ సోదరులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొని వారి సమస్యలు విని పార్టీ అధికారంలోకి రాగానే వారి సమస్యలను పరిష్కరిస్తానని మెకానిక్ సోదరులకు హామీ ఇచ్చారు.

## శివాలయాలకు ప్రసిద్ధి రాజంపేట..!

### నేడు మహాశివరాత్రి

**అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త**

శైవ క్షేత్రాలకు రాజంపేట ప్రసిద్ధి చెంది ఉంది. పురాతన చరిత్ర కలిగిన ఎన్నో చారిత్రాత్మక విశేషాలతో కూడిన శైవ పుణ్య స్థలాలకు నెలవుగా కూడా విరాజిల్లుతుంది. శుక్రవారం మహా శివరాత్రిని పురస్కరించుకొని రాజంపేట ప్రాంతంలోని అన్ని శివాలయాలు సిద్ధమయ్యాయి. ఇప్పటికే శైవక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన రాజంపేట మండలంలోని అత్తిరాలలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ నెల 4వ తేదీ అంకురార్పణతో మొదలై 5వ తేదీ తీర్థ ఉత్సవం, 6వ తేదీ పిగిలికూట ఉత్సవాలు జరిగాయి. జిల్లా వ్యాపితంగా లక్ష మందికి పైగా హాజ రయ్యే ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 12వ తేదీ వరకు జరగనున్నాయి. అత్తిరాల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆర్టీసి రాజంపేట, రైల్వేకోడూరు సెగ్మెంట్స్ నుండి ప్రత్యేక బస్సులు నడుపుతుంది. బ్రహ్మోత్సవాల్లో మహాశివరాత్రి, స్వామివారి కళ్యాణోత్సవం, బ్రహ్మ రధోత్సవ ఉత్సవాలు ముఖ్యమైనవి. కాగా గురువారం ఆలయంలో సూర్యప్రభ సేవోత్సవం జరిగింది. శివాలయాలకు ప్రసిద్ధి చెందిన రాజంపేట నియోజకవర్గంలోని చెయ్యేరు నది పొడవునా పురాతన చరిత్ర కు సాక్ష్యంగా పదికి పైగా శివాలయాలు వెలసి ఉన్నాయి. రెండేళ్ల క్రితం భారీ వరదలతో చెయ్యేరు నది ముంపుకు గురవ్వడంతో పులపుత్తూరులో పురాతన శివా లయం కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. కాగా రాజంపేట మండలం తాళ్ల పాకలో 11వ శతాబ్దం నాటి శ్రీ సిద్దేశ్వర ఆలయం 10 శతాబ్దాలుగా పూజలందు కుంటూ వస్తూంది. శ్రీ వెంకటేశ్వరునిపై 32వేల సంకీర్తనార్చన చేసిన అన్నమా చార్యులు ఆరాధించిన శ్రీ సిద్దేశ్వరస్వామి ఆలయం ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలో నడుపబడుతున్నది. తాళ్లపాకకు సమీపంలోని మదనగోపాల పురంలో పంచముఖేశ్వరాలయం ఉంది. చెయ్యేరు నది ఒడ్డున గుండ్లూరు వద్ద శ్రీ అగస్థేశ్వరస్వామి ఆలయం భక్తుల పూజలతో ఆధ్యాత్మికంగా వెలిగి పోతున్నది. ఈ ఆలయంలో కార్తీక మాసంలో ఏదో ఒక సోమవారం ఆలయం గర్భగుడిలో నీటి బుగ్గ వస్తుండడం విశేషం. తన కళ్లను పెకిలించి ఇచ్చిన భక్త కన్నప్ప జన్మ స్థలంగా గుర్తించబడిన రాజంపేట పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలో ఊటు కూరులో పురాతన చరిత్రకు సాక్షంగా శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయం ఉది. ఈ ఆలయంలో కార్తీక మాసంతో పాటు మహా శివరాత్రి, ప్రతి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వస్తున్నారు. రాజంపేట పట్టణ ప్రధాన రహదారిలో పురా తన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తుల కొంగు బంగారంగా ఉంది. మహా శివరాత్రిని పురస్కరించుకొని ఆయా శివాలయాల కమిటీలు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. రుద్రాభిషేకాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. తెల్లవారుజము నుండే శివాలయాలకు భక్తులు పోటెత్తను న్నారు. చారిత్రాత్మక విశేషాలతో



కూడిన శైవక్షేత్రం అత్తిరాలలో ప్రభుత్వ అధికారులు భక్తులు లక్షకు పైగా వస్తారని ఊహించి తదనుగుణంగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో పర్య వేక్షణ చేస్తున్నారు. అత్యవసర పరిస్థితు లను ఎదుర్కొనేందుకు వీలుగా ఆరోగ్య, రెవిన్యూ పోలీసు, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, అగ్నిమాపక, పోలీసు ప్రభుత్వ శాఖల ఆధికారులు రెండు రోజుల నుండే పర్యవేక్షిస్తున్నారు. అత్తిరాలలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలు జరిగాయి. కాగా అత్తిరాలలో శ్రీ త్రేతేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి రోజైన శుక్రవారం ఉదయం కపాలేశ్వర ఉత్సవం, రాత్రిశిఖర దీపారాధన, హంసవాహన సేవ, లింగార్చన లింగోద్భవం, నంది ఉత్సవ సేవలు నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మెన్ వెలగచర్ల వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పర్య వేక్షిస్తున్నట్టు వివరిం చారు. కాగా శనివారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్తిరాలలో స్వామివారి కళ్యా ణోత్సవం, పెండ్లికొడుకు గుర్రపు వాహనం, గజవాహన సేవలు జరుగుతా య న్నారు. భక్తుల సౌకర్యార్థం రా త్రి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు అత్తిరాలకు విచ్చేసే భక్తు లకు వివిధ సేవా సంస్థలు శుక్రవారం నుండి మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని పండ్లు, పూలు

## భక్తుల కోర్కెలు తీర్చె కొంగు బంగారం అనంతపురం గంగమ్మతల్లి ...4లో

## పనులు పూర్తయ్యాక వర్క్ ఆర్డర్లు క్లోజ్ చేయకపోతే కఠిన చర్యలు

### ఎస్ఇ రమణ



**రాజంపేట, మార్చి 07, ప్రభాతవార్త**

పనులు పూర్తయిన వెంటనే వర్క్ ఆర్డర్లు క్లోజ్ చేయకపోతే సంబంధిత అధికారులను ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని, అధికారులను ఎస్ఇ హెచ్చరించారు. గురువారం రాజంపేట ఇఇ విద్యుత్ కార్యాలయంలో ప్రగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్ఇ రమణ మాట్లాడుతూ వర్క్ ఆర్డర్లను నిర్ణత సమయంలో క్లోజ్ చేయకపోతే సంబంధిత అధికారి పర్సనల్ అకౌంట్ నుండి వర్క్ ఆర్డర్ల అమౌంట్ను రికవరీ చేయబడుతుందని తెలియజేశారు. అవసరమైతే వారిపై చట్టపరంగా ఆస్తులు దుర్వినియోగం కింద క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని గట్టిగా హెచ్చరించారు. యూనిట్కు 8.60 రూపాయలు పెట్టి విద్యుత్ను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. పగటిపూట గ్రామాలలో వీధిలైట్లు వేలగకుండా విద్యుత్ వృధా చేయకుండా అరికట్టాలని సూచించారు. సంస్థ నెలరోజుల ముందే విద్యుత్ను కొనగోలు చేసి వినియాగదారులకు అందిస్తుందన్నారు. విద్యుత్ బకాయిల వసూళ్లలో కూడా రాజీ వద్దని ఇప్పటికే అధికంగా విద్యుత్ బకాయిలు పేరుకు పోయాయని వీటి వసూళ్లపై ప్రత్యేక దృష్టి సాధించాలని ఆదేశించారు. రైతులకు కొత్త వ్యవసాయ సర్వీసు ల విడుదల కూడా వేగవంతం చేయాలన్నారు. రాజంపేట డివిజన్ పరిధిలో ట్రాన్స్ఫార్మర్ల వైఫల్యాలు అధికంగా ఉన్నాయన్నారు. వీటిని తగ్గించేందుకు అవసరమైన చోట కొత్త ట్రాన్స్ఫా ర్మర్లను ఏర్పాటు చేసుకుని అధికారులు తగు చర్యలతీసుకోవాలని కూడా హెచ్చరించారు. వ్యవసాయ పొలాలకు విద్యుత్ కంచెను ఏర్పాటు చేయటం చట్టరీత్యా నేరమని వీటి ద్వారా అంతరాయాలు కూడా అధికంగా ఏర్పడడమే కాకుండా విద్యుత్ ప్రమాదాలు కూడా సంభవిస్తున్నా యన్నారు. వీటి పట్ల ప్రజలను చైతన్యవంతులు చేసి విద్యుత్ కంచెలను నిర్మూలించాలని అదేవిధంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరా యాలు జరక్కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సౌర్యం పై కూడా దృష్టి సారించాలని అవసరమైతే విధిగా దాడులు నిర్వహించి విద్యుత్ సౌర్యాన్ని అరికట్టా లని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు సైన్యంలో పనిచేస్తే తప్ప ఫలితాలు ఉండవని తెలియజేశారు. విధులలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని ఆ అధికారి హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్లోని రాజంపేట, సిద్ధ వటం, ఒంటిమిట్ట, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబుల వారిపల్లె, చిట్వేలి, కోడూరు మండలాల క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు. వీరితోపాటు రాజంపేట ఇఇ రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఏఈలు జేఈలు అకౌంట్స్ అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు జగనన్నకు తోడుగా నిలవాలి

### జెడ్పీ చైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథ రెడ్డి

**వీరబల్లి, మార్చి07, ప్రభాత వార్త :**

వైయస్ జగన్ మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని మహిళలందరూ ఆయనకు తోడుగా నిలబడాలని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్మెన్ ఆకేపాటి అమర్ నాథ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వైయస్ఆర్ ఆసరా 4వ విడత కార్యక్రమానికి ఆయన ముఖ్య అథిదిగా పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ జగనన్న తన అక్క చెల్లెమ్మల కు తోడుగా ఉంటూ వాని అభివృద్ధికి తోడ్పాటు అందించారని తెలిపారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుండే కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశ పెట్టి వారి జీవితాల్లో వెలుగు నింపారన్నారు. పేద ప్రజల కోసం అహర్నిషలు శ్రమిస్తూ ప్రజలందరూ సంతోషంగా ఉండాలనేదే అయన ఆకింక్ష అని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి మహిల ఆర్థికంగా సామాజికంగా , రాజకీయంగా ఎదగాలన్నదే ఆయన ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కుటుంభంలో మహిళలు సంతోషంగా ఉంటే ఆ కుటుంభం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటి నుండి జగనన్న మహిళల కోసం బటన్ నొక్కి ప్రతి వారి అవసరం తీర్చారన్నారు. అందుకు మీరు కూడా కేవలం



రెండు సార్లు బటన్ ప్యానుపై నొక్కి తిరిగి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుందాం అన్నారు. కార్యక్రమమంలో జిల్లా బిసి సంఘం అధ్యక్షుడు మోడెం నాగభూషణం, వైసిపి నాయకులు విఆర్ వెంకట్రామిరెడ్డి, లాయర్ పవన్ కుమార్ రెడ్డి, ఎంపీడీఓ రామచంద్రా రెడ్డి, సర్పంచులు నాగిరెడ్డి, గోపీనాద్ రెడ్డి, ఎంపీటీసీలు గంగులయ్య, సుబ్బరామరాజు, సొసైటీ అధ్యక్షుడు రామాంజులు రెడ్డి, వైసిపి నాయకులు శితంపేట వెంకటరాజు, సుబ్బరామరాజు, శ్రీరాములు రెడ్డి, వెలుగు ఏపీయం ఖాదర్‌వల్లీ వెలుగు సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపం గ్రామ సచివాలయాలు

### ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**చిన్నమండెం, మార్చి 7(ప్రభాతవార్త):**

గాంధీజీ కలలుగన్న సంపూర్ణ గ్రామ స్వరాజ్యం దిశగా జగనన్న ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం చిన్నమండెం మండలంలోని దేవగుడిపల్లె గ్రామ సచివాలయ నూతన భవనాన్ని జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా పారదర్శకంగా, ప్రతిష్టాత్మకంగా గ్రామ స్థాయి లోనే ప్రజలకు సేవలందిస్తున్నారు. ప్రజా అవసరాల నిమిత్తం మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా వ్యయ, ప్రయాసలు లేకుండా చేశారన్నారు. స్థల దాత రామ సుబ్బారెడ్డిని శ్రీకాంత్‌రెడ్డి అభినందించారు. జెడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ దేవనాథరెడ్డి మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు. గ్రామ సచివాలయాలకు కోట్లాది రూపాయాలతో శాశ్వత కార్యాలయ భవనాలను నిర్మించి పల్లెల మార్పుకు శ్రీకా రం చుట్టారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అమృతమ్మ, ఎంపీటీసీ తులసమ్మ, ఎంపీటీసీలు ఏజాస్‌ఆలీఖాన్, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.




వార్త



# గడీ విద్యార్థులు పదో తరగతిలో ప్రథమ స్థానంలో నిలవాలి

కలికిరి, మార్చి 7, ప్రభాతవార్త:



పదో తరగతి పరీక్షల్లో గడి ఉర్దూ పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత లో ప్రథమ స్థానంలో నిలవాలని పల్లవోలు పంచాయతీ సర్పంచ్ బీబీ ఆయేషా విద్యార్థులకు సూచించారు. బుధవారం ఉర్దూ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్య క్రమం ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ బీబీ ఆయేషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రు లకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని సర్పంచ్ పేర్కొన్నారు. వైసీపీ యువ నాయకుడు ఇస్తియాక్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళి కలు సిద్ధం చేసుకొని చదివి ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలన్నారు. భవిష్యత్తులో మంచి రంగాల్లో స్థిరపడి సమాజ సేవలో ముందుండాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడు గతంలో పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయుడు ఇమాం అహ్మద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పల్స్‌పోలియో నిధులు వైద్య సిబ్బందికి అందని ద్రాక్షేనా?

కలికిరి, మార్చి 7, ప్రభాతవార్త

మండలంలోని గ్రామ పంచాయతీలలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వైద్యసిబ్బంది వేశారు. పల్స్ పోలియో కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియోపై ప్రజలకు అవగాహన కల్పించి చిన్నారులను కేంద్రాల వద్దకు తీసుకొచ్చి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించడంలో వైద్యసిబ్బంది ఎంతో ప్రత్యేక శ్రద్ధ చూపి వంద శాతం పల్స్ పోలియో చుక్కలు వేసి ప్రభుత్వ కార్య క్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. కానీ వారికి ప్రభుత్వం పల్స్ పోలియో వేసేందుకు గాను ఒక్కో కేంద్రానికి రూ.900 చొప్పున నిధులు మం జూరు చేయడం జరుగుతుంది. మండలంలో 35 బూతులను ఏర్పాటు చేయడం జరిగింది. వారికి ప్రభుత్వం నిధులు సైతం 5 బూతులకు సంబంధించి నిధులు మంజూరు చేయడం ఆనవాయితీ. కానీ కలికిరి మండలంలో పల్స్ పోలియో చుక్కలు వేసిన వైద్య సిబ్బందికి ఆ నిధులు మండల స్థాయి వవైద్యాధికారి ఇవ్వ డం లేదనే ఆరోపణలున్నాయి. గతంలో 2020లో పల్స్ పోలియో చుక్కలు వేయడం ఆ సమయంలో కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అప్పుడు కూడా వైద్యాధికారి వైద్యసిబ్బందికి బూతుకు రూ.900 చొప్పున సిబ్బందికి ఇవ్వాల్సి ఉన్నా అప్పుడు కూడా నిధులు ఇవ్వలేదు. ఆ సమయంలో పత్రికలలో వార్తలు ప్రచురితం అయినా వైద్యాధికారి స్పందించలేదు. కానీ ఇప్పుడు పల్స్ పోలియో చుక్కలు వేసిన వైద్యసిబ్బంది ఆ నిధుల కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. గత 3 రోజులుగా వైద్యసిబ్బంది తమ సొంత నిధులు ఖర్చు చేసి కార్యక్రమం విజయవంతం చేశారు. పల్స్ పోలియో చుక్కలు వేసే సమయంలో సిబ్బందికి భోజన వసతి, మంచినీటి సౌకర్యం కల్పించాల్సి ఉన్నా వైద్యాధికారి పట్టించుకోవడం లేదు. పల్స్ పోలియో చుక్కలు వేయాలని వైద్యాధి కారి బూతులు పర్యటించి సిబ్బందిని ఆదేశించి కార్యక్రమం విజయ వంతం చేయాలని తెలిపినప్పుడు నిధులు ఎందుకు ఇవ్వడం లేదని వైద్య సిబ్బందికి వివరించాల్సి ఉంది. వైద్యాధికారిని నిధులకు సంబంధించి ప్రశ్నిస్తే తమపై ఎక్కడ కక్ష సాధింపు చర్యలు చేపడతారోననే భయంతో వైద్యసిబ్బంది వైద్యాధి కారిని అడిగేందుకు జంకుతున్నారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి పల్స్ పోలియో నిధులు వైద్యసిబ్బందికి అందేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి

## – పుత్తా నరసింహారెడ్డి

పెండ్లిమర్రి, మార్చి 7, ప్రభాతవార్త



మండలంలోని కొత్తసంగటిపల్లె లో బాబు స్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి పాల్గొని ప్రజలకు తెదేపాను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నా యుడు వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. చంద్ర బాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్య క్రమం లో పుత్తా చైతన్యరెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, బయన్న, నాగ సుబ్బయ్య, కోటేశ్వరరెడ్డి, గంగయ్య, మల్లేశ్వరరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొలతలకు భారీగా తరలి వెళ్లిన భక్తులు

పెండ్లిమర్రి, మార్చి 7, ప్రభాతవార్త



మహా శివరాత్రి పర్వదినం సం దర్భంగా గురువారం భారీగా పొలత ల క్షేత్రానికి భక్తులు తరలి వెళ్లారు. మల్లేశ్వర స్వామి, బండెన్న, అక్క దేవతలను, పుట్టాంజ నేయ స్వా మిని, కాశినాయనను భక్తులు దర్శిం చుకొని ప్రత్యేక పూజలు, అభిషే కాలు నిర్వహించి తరించారు. మహిళా భక్తులు క్యూలైన్లలో అక్కదేవతల వద్ద వరపడి తమ మొక్కులు చెల్లించుకున్నారు. పొలతల క్షేత్రంలో భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా అన్ని ఏర్పాట్లు ఆలయ ఛైర్మన్ నాగమల్లారెడ్డి, ఈవో శ్రీని వాసులు తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు భక్తులకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా కడప డీఎస్పీ షరీఫ్ పర్యవేక్షణ చేసి పటిష్ట చర్యలు చేపట్టారు. దాదాపు 30 మంది పోలీసులు పాల్గొని పటిష్టబందోబస్తు చర్యలు చేపట్టారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

## – టీడీపీ నేతలు అమీర్‌బాబు, లక్ష్మిరెడ్డి

కడప కార్పొరేషన్, మార్చి 7, ప్రభాతవార్త



మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ప్రత్యేక స్థానం ఇవ్వాలని తెదేపా కడప నియో జక వర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్ బాబు, సీనియర్ నాయకులు ఆలం ఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ మన్ మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం నగరంలోని ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి కార్యా లయంలో టీడీపీ సీనియర్ మహిళా నాయకురాళ్లను అంతర్జాతీయ మహిళా దినో త్సవం సందర్భంగా మహిళా నాయకురాళ్లను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రపం చంలోనే మహిళ అంటే అతి శక్తివంతమైన వ్యక్తి అన్నారు. స్త్రీ మూర్తి లేనిదే సృష్టి లేదన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పరిపాలనలో కూడా మహిళ లకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ జయరాంరెడ్డి, పాలకొండ గుడి మాజీ ఛైర్మన్ ఓబుల్‌రెడ్డి, తెలుగు యువత నగర మాజీ అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప నగర మాజీ మైనార్టీ అధ్య క్షులు ఇమ్రాన్, 39వ డివిజన్ సీనియర్ నాయకులు ఇలియాస్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, నూర్ బాషా, గంగులయ్య, కిశోర్ పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే ప్రజల కష్టాలు తీరుతాయి

కడప వైద్యవిభాగం, మార్చి 7, ప్రభాతవార్త:

టీడీపీ ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు అయిన తరువాత నగర ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని టీడీపీ అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు అన్నారు. గురువారం ఆయన తన నివా సంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కడప అసెంబ్లీ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాధవిరెడ్డి విద్యావంతురాలని ప్రజల కష్టసుఖాలు తెలిసిన నాయ కురాలని అనతి కాలంలోనే మాధవిరెడ్డి నగర ప్రజల్లో మమేకమై ప్రజాధరణ పొందిన నాయకురాలిగా నిలిచిందని మాధవిరెడ్డిని కడప అసెంబ్లీ ఎన్నికలలో విజయ పదంలో గెలిచేందుకు ఏర్పాటును అందించాలని కోరారు.

# సర్పంచ్ చొరవతో మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, మార్చి 6, ప్రభాతవార్త

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ పాత హరిజనవాడలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ కార్యదర్శి గాయత్రిల చొరవతో గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం అయింది. గ్రామంలో 300 కుటుంబాలు జీవనం గడుపు తున్నారు. గ్రామంలో ఒకే బోరు ఉండడంతో మంచినీటి సమస్య తలె త్తింది. దీంతో స్థానిక సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రక్షిత మంచి నీటి బోరు వేసి కొత్త మోటారు అమర్చారు. దీంతో పాటు 25 కెపాసిటీ కలిగిన విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌ను ట్రాన్స్‌కో అధికారుల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో మంచినీటి సమస్య తొలగింది.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కడప లీగల్, మార్చి 7, ప్రభాతవార్త

కడప కలెక్టరేట్ సభా భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యా య సేవాధికార సంస్థ సెక్రటరీ కం, సీనియర్ సివిల్ జడ్జీ బాబాఫకృద్దీన్ పాల్గొని ప్రసంగించారు. 1975లో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గుర్తించింది. సమాజంలో మహిళల పట్ల వివక్షత, లింగ నిష్పత్తిపై అవగాహన, కుటుంబంలో మహిళ పాత్ర, వివాహ వయసు మొదలగు విషయాలను వివరిం చడం జరిగింది. కార్యక్రమం అనంతరం వివిధ శాఖల మహిళలను శాలువాలతో మేమంటాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఉమెన్ కమిషన్ శ్రీమతి లక్ష్మీదేవి, జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీమతి లక్ష్మి, రీజనల్ జాయింట్ డైరెక్టర్, వివిధ శాఖల మహిళా అధికారులు, మహిళ డాక్టర్లు, మహిళా ఎన్జీవోలు, అంగన్‌వాడీ వర్కర్లు మహిళలు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం

## – ఆర్టీసీ బస్ షెల్టర్ ప్రారంభంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం, మార్చి 7, ప్రభాతవార్త

ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని వైఎస్ఆర్ సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రామాపురంలో రూ.18లక్షల ఎంపీ మిథున్‌రెడ్డి, ఎంపీ ల్యాండ్స్ నిధు లతో నిర్మించిన ఆర్టీసీ బస్ షెల్టర్ ప్రారంభంలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రమైన రామాపురంలో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రయాణికులు, ప్రజల కోరిక మేరకు బస్ షెల్టర్‌ను నిర్మించడం జరిగిందన్నారు. బస్ షెల్టర్‌లో మౌలిక వసతులతో పాటు టాయిలెట్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. బస్ షెల్టర్ నిర్మాణంపై ప్రయాణికులు ఎంపీ, ఎమ్మెల్యేలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, నేతలు పాల్గొన్నారు.

# చాందినీ బండ్లకు అనుమతి తప్పనిసరి

రామాపురం, మార్చి 7, ప్రభాతవార్త



లక్కిరెడ్డిపల్లె శ్రీ అనంతపురం గంగమ్మ జాతర అమ్మవారికి చాంది నీ బండ్లకు పోలీసుల అనుమతి తప్పక తీసుకోవాలని ఎస్సై ఎల్.వీ ప్రసాద్‌రెడ్డి తెలి పారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 11, 12 తేదీల్లో గంగమ్మ జాతర జరుగుతుందని ప్రశాంతంగా జరుపు కునేం దుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. చాందినీ బండ్లు 10 అడుగులు ఎత్తు కంటే ఎక్కువ ఏర్పాటు చేయకూడదన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘ ట నలు జరగకుండా ముందు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. చాందినీ బండ్లు జాతీ య రహదారిపై వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# పేదరిక నిర్మూలన లక్ష్యంగా జగన్ పాలన

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, మార్చి 07, ప్రభాతవార్త

రాష్ట్రంలో పేదరిక నిర్మూళన లక్ష్యంగా ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక అభివృద్ధిని అందించేలా జగన్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో కౌన్సిలర్ షేక్ కమాల్ బాష ఆధ్వర్యంలో నిర్వహించిన ఎఇన్నకల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డితో పాటు ఆయన తీమణి రాచమల్లు రమాదేవి కుమారుడు రాచమల్లు రాఘవేంద్రా ఒడ్డి పాల్గొన్నారు. ఈ సంధబ్బంగా వారు ప్రతి ఇటింకి వెళ్లి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సంధర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రచారం చేసిన వార్డుల మాదిరి గానే 24వ వార్డులో ప్రజలు అక్కున చేర్చుకుంటున్నారని తెలి పారు. పిల్లల భవిష్యత్తు కోసం విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు, స్త్రీలకు ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు, సచివాలయ వ్యవస్థ, గ్రామ వాలంటీర్ల వ్యవస్థ; ఇంటిగ్రేటెడ్ ల్యాబ్స్ కేంద్రాలు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టా మన్నారు. 24వ వార్డులోని సంక్షేమం ద్వారా, మున్సిపల్ నిధుల ద్వారా 22 కోట్ల అభివృద్ధి జరింగిందన్నారు. ఇవన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిందని భావిస్తే తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసిం హారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి సభ్యులు కాకర్ల నాగేశారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్‌లు పాతకోట బంగారురెడ్డి, సీఎస్ ఖాజా మొహిద్దీన్, కౌన్సిలర్లు కమాల్‌బాష, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, వైసిపి మండల కన్వీనర్ మార్తల ఓబుల్‌రెడ్డి, వైసిపి నాయకులు రాక్సన్ రాఘవరెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఉటుకూరు నాగలింగేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి కృషి చేస్తా

## టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు

రాజంపేట అర్బన్ మార్చి 7, ప్రభాతవార్త



శివుని పరమభక్తుడు భక్త కన్నప్ప జన్మస్థలి ఊటుకూరులోని నాగలింగేశ్వర స్వామి ఆలయ అభి వృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. గురువారం ఆయన శివ రాత్రి బ్రహోత్సవాలు పురస్కరించు కుని స్వామిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ధర్మకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రూ.50వేలు ఆర్థిక సాయా న్ని అందజేశారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఉం టుందని పేర్కొన్నారు. ఆయన వెంట ఊటుకూరు టడిపి నేత సతీష్‌రాజు, స్థానిక యువకులు ఉన్నారు.

# చిన్నారుల క్షేమం కోసం దైవయజ్ఞం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 07, ప్రభాతవార్త



రాష్ట్రీ సేవా సమితి(రాస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికాస్ విహార్ నందు గురువారం దివ్యాంగ చిన్నారుల క్షేమం కోసం దండపాణి సంస్థ వారు దేవయజ్ఞం నిర్వహిం చారు. ఈ సంధర్భంగా రాస్ ఎగ్జి క్యూటివ్ మెంబర్ శెట్టిపల్లె రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి వికాస్ విహార్ పాఠశాలకు లీజు వసతి కూడ రాస్ కల్పించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి నరసయ్య, వికాస్ విహార్ సభ్యులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ కౌన్సిలర్ ఆమోదం

ప్రొద్దుటూరు, మార్చి 07, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు పురపాలక సం ఘం పరిధిలోని పలు అభివృద్ధి పనులకు మున్సి పల్ పాలకమండలి ఏక గ్రీవంగా ఆమోదం తెలి పింది. గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు అధ్యక్షతన మున్సిపల్ సమావేశ భవణంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అజెండాలో 8అంశాలు టేబుల్ అజెండా లో 9అంశాలను మున్సిపల్ అధికారులు పొందుపరచగా ముఖ్యంగా గాంధీ రోడ్డుకు అల్టర్నేటివ్‌గా బొల్లవరం నుండి రిషి అపార్ట్‌మెంట్ మీదుగా ఉన్న రోడ్డు ను అభివృద్ధి చేసేందుకు టెండర్లు కూడ పూర్త య్యాయని ఎన్నికల అనంతరం పనులు మొదలు పెడతామని మున్సిపల్ వైస్ చైర్మెన్ పాతకోట బంగారు ముని రెడ్డి తెలిపారు. మిగిలిన అంశాలలో అభివృద్ధి కార్యక్రమాలను మున్సిపల్ పాలక మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. మున్సిపల్ పరిధిలోని ఏ వార్డులోనైన మిగిలిపోయిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమైన ఉంటే ప్రారంభించేందుకు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోగా పూర్తి చేసుకోవాలని ఎన్నికల కమీషన్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు సభ్యులకు మున్సిపల్ వైస్‌చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ సీఎస్ ఖాజా మొహిద్దీన్, పాతకోట బంగారురెడ్డిపాలక మండలి సభ్యులు కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి, ఎంఈ సాయికృష్ణ, డీఈ దస్తగిరి, ఏఈ ఉమా మహేశ్వరి మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# టిడిపిలో 100కుటుంబాలు చేరిక



ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 07, ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యం లో గురువారం 100కుటుంబాలు టిడిపిలో చేరారు. 40వ వార్డుకు చెందిన చౌడం రవి ఆధ్వర్యంలో 100 కుటుంబాల వారు స్థానిక రిషి అపార్ట్‌మెంట్ వద్ద సీఎం సురేష్ నాయుడు ద్వారా పసుపు కండువాలు కప్పుకొని తెలుగుదేశం పార్టీలో చేరారు. చౌడవ మురళి, చౌడం లక్ష్మయ్య, గుద్దేటి రాజా, చౌడం వినోద్ తదితరులు ఉనాననరు. పార్టీలో చేరిన అనంతరం సూపర్ బజార్ రోడ్డు వద్ద నుండి ఇంటింటికి బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ఇంటింటికి పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, మాజీ పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి, రాజుపాళెం మండల మాజీ ఎంపీపీ శెట్టిపల్లె ప్రభాకర్ రెడ్డి, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, 40వ వార్డు చౌడం రవి, హుస్సేన్‌బాష, బండారు చౌడయ్య, రమేష్, వినోద్, సుబ్బయ్య, గుద్దేటి రాజా, 41వ వార్డు ఇంచార్జ్ గంజికుంట ఆంజనేయులు, 19వ వార్డు కౌన్సిలర్ మునీర్, సిద్దయ్య టిడిపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే గేటుకు మరమ్మత్తులు పూర్తి

ముద్దనూరు, మార్చి 07, ప్రభాతవార్త



జమ్మలమడుగు ప్రధాన రహదారిలోని రైల్వే గేటు మరమ్మ త్తులు పూర్తి కావడంతో గురువారం నుంచి రాకపోకలు కొనసాగాయి. ఈనెల రెండో తేది నుండి రైల్వే అధికారులు మరమ్మత్తు పనులు చేపట్టడంతో గేటు మూతపడింది. ఐదు రోజుల తర్వాత మరమ్మత్తులు పూర్తి కావడంతో గేటు తెరుచుకుంది. దీంతో వాహణాల రాకపోకలు మొదలయ్యాయి.

# ప్రలోభాలకు లొంగకుండ ఓటెయ్యండి : డీఎస్పీ

ముద్దనూరు, మార్చి 07, ప్రభాతవార్త:



ముద్దనూరు మండల ప్రజలు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్వేచ్ఛ గా తమ ఓటు హక్కు వినియో గించుకునేలా తగిన భద్రత కల్పిస్తా మని, శాంతి భద్రతల పరిరక్షణమే ప్రాధాన్యం ఇస్తామని జమ్మల మ డుగు డీఎస్పీ డాక్టర్ టి.డి యశ్వంత్ పేర్కొన్నారు. ముద్దనూరు మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రమైన దేనేపల్లె మరియు చిన్న కత్తెరపల్లె గ్రామంలో గురువారం పల్లెనిద్రలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండ స్వేచ్ఛగా, నిర్భ యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ దస్తగిరి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉర్దూ పాఠశాలకు పనివేళల్లో మార్పులు

రామాపురం, మార్చి 7, ప్రభాతవార్త

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏపీలోని ఉర్దూ పాఠశాలలో పని వేళల్లో మార్పు చేయడం జరిగింది. పీఎస్‌టీయూ రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ సయ్యద్ మజురుల్ హక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండగ సందర్భంగా ఉర్దూ పాఠశాలలకు ఏపీ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ పాఠశాలలో సమయంలో మార్పు చేసినట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉర్దూ ప్రాథమిక పాఠశాల ప్రాథమిక ఉన్నత మరియు ఉన్నత పాఠశాల డైట్ కళాశాలలో ఉదయం ఒక పూట బడి నిర్వహించుటకు పాఠశాలలో ఉదయం ఒక పూట బడి నిర్వహించుటకు పాఠశాలలో ఉదయం 8 నఉుంచి మధ్యాహ్నం 1.30 వరకు అనుమతివ్వడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రాథమిక, ప్రాథమిక, ఉన్నత కళాశాలలు, విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా : పుట్టా

దువ్వూరు, మార్చి 07, ప్రభాతవార్త



రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున అసెం బ్లీకి పోటీ చేస్తు న్నానని, ఒకసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మైదు కూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. గురు వారం దువ్వూరులోని 15, 16, 17 పోలింగ్ కేంద్రాల పరిధిలో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగేదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని ఏ ప్రభుత్వం చేపట్టని ఎన్నికల మేనిఫెస్టోను టిడిపి విడుదల చేసిందని, దీని ద్వారా ఎంతో మంది పేదలకు లబ్ది చేకూరుతుందన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారాన్ని చలా యించి నిలువు దోపిడికి పాల్పడిందని, ఎక్కడా అభివృద్ధి చేయలేదని విమర్శిం చారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లను పట్టించుకోలేదని, కేవలం ఇసుక, మట్టి దోపిడితోనే వైకాపా పరిపాలనసాగిస్తుందని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా దు వ్వూరుకు చెందిన షేక్ సద్దాం, మహబుబ్ పీరా, దస్తగిరి వారి అనుచర వర్గం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువాలు వేసి సాదారంగా ఆహ్వా నించారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణరెడ్డి, రైతుసంఘం అధ్యక్షులు సంజీవరెడ్డి, హుస్సేన్‌సాహెబ్, పాపినేని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యను అధిగమించడమే వైసిపి సాధించిన ప్రగతి

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, మార్చి 07, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో ప్రధానంగా ప్రజలను పట్టిపీడిస్తున్న సమస్యలను, త్రాగునీటి సమస్యను అధిగమించడమే వైసిపి సాధించిన గొప్ప ప్రగతి అని ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన ప్రొద్దుటూరు లో దాదాపు 270కోట్ల రూపాయల వ్యయంతో పట్టణంలోని ప్రధాన కాలువల ఆధునీకరణతో పాటు, రామేశ్వరంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు 150కోట్ల రూపాయలతో అమృత్ పథకం ద్వారా మైలవరం నుండి ప్రొద్దుటూరు నీటిశుద్ధి కేంద్రానికి పైప్‌లైన్ ఏర్పాటుచేసి పట్టణంలో ప్రతిరోజు త్రాగునీరు అందించడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాధిం చిన గొప్ప ప్రగతిగా ఆయన అభివర్ణించారు. ప్రజలకు శుద్ధి చేసిన నీటిని అందిం చాలంటే కొంత సమయం పడుతుందని తెలిపారు. ఏదైన మట్టితో కూడిన నీరు వస్తే మరో రెండు మూడు రోజుల్లో ఈ సమస్యకు పరిష్కారం చేస్తా మన్నా రు. పట్టణంలోని ప్రజలను పట్టిపీడిస్తున్న మరో సమస్య దోమల నివారణ పారి శుద్య వ్యవస్థను మెరుగుపరచాలన్న సంకల్పంతో అందుకు సంబంధించిన ఐదు ప్రధాన కాలువల ఆధునీకరణతో దోమల నివారణకు శ్రీకారం చుట్టామన్నారు. కొన్నేళ్లు గా త్రాగునీటి పైప్‌లైన్లను మార్చకపోవడంతో అపరిశుభ్రత నీరు ప్రజలకు చేరు తుందని తలంచి కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసే దిశగా 163కోట్లతో పనులు ప్రారం భించామన్నారు. ప్రొద్దుటూరు అభివృద్ధి కోసం తన చివరి శ్వాస వున్నంత వరకు కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైస్‌చైర్మెన్ సీఎస్ ఖాజా మొహిద్దీన్, కౌన్సిలర్ పాతకోట ముని వంశీధర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రికి ముస్తాబైన నాగ నాగేశ్వర స్వామి కోన

ఖాజీపేట, మార్చి 07, ప్రభాతవార్త



జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలలో ఖాజీపేట మండలం లోని నాగ నాదేశ్వర స్వామి ఆల యం ఒకటి. ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయతీ పరిధిలో స్వయం భూ లింగాకారుడిగా కొండ పై వెలసినాడు. పురాతనమైన ఈ ఆలయాన్ని రావులపల్లె గ్రామానికి చెందిన గంగవరం రామిరెడ్డి పునరుద్ధరణ చేశారు. ఏటా మహాశివరాత్రి సంధర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకునే ముక్కులు తీర్చుకుంటారు. నేడు శివరాత్రి సంధర్భంగా శ్రీ నాగ నాదేశ్వర స్వామి ఆలయం శివనామ స్మరణ తో మోగనుంది. పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చే భక్తులకు ఏ అసౌకర్యం కలగ కుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మెన్ గుమ్మా లక్ష్మిరెడ్డి తెలిపారు.

# కెఓఆర్‌ఎంలో యాన్యువల్‌డే వేడుకలు

కడప మార్చి 7, ప్రభాతవార్త



ఘనంగా కేఓఆర్‌ఎంలో యా న్యు వల్ డే వేడుకలు నిర్వహించారు కడప మార్చి 8. కళాశాల నందు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఆయా రంగాలలో అత్యున్నత ప్రతిభను కనబరుస్తూ ఉన్నత శిఖరాలకు ఎదుగుతుండడం ఎంతో ఆనంద దాయకమని కేఎస్ఆర్ఎం విద్యాసంస్థల ఎండి డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. కడప నగరంలో కే ఓ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాల నిన్న అన్యువల్ డే టూ కే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ కే ఓ ఆర్ ఎం కళాశాల విద్యార్థులు ఎంతో ప్రతిభను కనబరుస్తున్నారని విద్యార్థులు తలుచుకుంటే దేనినైనా సాధించగలరని పేర్కొన్నారు కళాశాల చైర్మన్ ఎస్ వెంకట శివారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో చదివే విద్యార్థులకు అన్ని రకాల నైపుణ్యాలతో కూడిన అన్ని అంశాలను పాఠాలను బోధిస్తూ చదివే విద్యార్థులకు అన్ని రకాల నైపుణ్యాలతో కూడిన పాఠాలను బోధిస్తున్నారు. కళాశాల సెక్రెటరీ శనివారం లిఖిత మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు ఉన్నతమైన విద్యను బోధించడం క్రమశిక్షణకు జరుగుతుందన్నారు కందుల గ్రూప్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ కందుల మదనమోహన్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల స్కిల్స్ లో స్కిల్స్ ప్రత్యేక శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు కళాశాల కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ విద్యార్థిని విద్యార్థులకు లను ఆశీర్వదించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లావణ్య అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థుల వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనను ఇచ్చారు..

# జగన్‌మోహన్ రెడ్డి అరాచక పాలనకు త్వరలో ముగింపు

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 07, ప్రభాతవార్త



రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి అరాచక పాలన త్వరలో ముగుస్తుం దని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన కార్యా లయం లో విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ రాష్ట్రంలో 140సీట్లకు పైగా గెలిచి తెలుగుదేశం అధికారంలోకి రాబోతుందని, రాష్ట్రంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు, మంత్రులు సైతం జగన్ను వీడి తెలుగుదేశం పార్టీలో చేరు తున్నారన్నారు. ఇచ్చిన గృహాలకే మళ్లీ పట్టాలు పంపిణి చేయడం ఎన్నికల వేల కపట నాటకా లన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గెలుపు ఉండదని మీ గెలుపుకు సహకరించిన ప్రశాంత్ కిషోర్ చెప్తున్నాడన్నారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్ ఘంటసాల వెంకటే శ్వర్లు, అమీర్, నాయకులు మంచి శివకుమార్ పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రవీణ్ రెడ్డి లక్ష్యం

## గండ్లూరు మోనికా రెడ్డి, హరితారెడ్డి

ప్రొద్దుటూరు, మార్చి 07, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజవకర్గంలో ప్రత్యేకంగా మహిళా చేయూత ద్వారా మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే టిడిపి ఇన్ఛార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి లక్ష్యమని టిడిపి మహిళా నేతలు గండ్లూరు మోనికారెడ్డి, హరితా రెడ్డి పేర్కొన్నారు. మార్చి 8న ప్రపంచ మహిళా దినోత్సవం సంధర్భంగా గురు వారం స్థానిక పద్మశాలీయ కళ్యాణమండపంలో టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సీమంతం కార్యక్రమం లో వారు పాల్గొన్నారు. ఈ సంధబ్బంగా టిడిపి ఇచ్చార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి సతీమణి మోనికారెడ్డి, సోదరి హరితారెడ్డిల చేతుల మీదుగా 55మంది గర్భిణీ స్త్రీలకు చీర సారె పెట్టి ఘనంగ సీమంతం వేడుకలను నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం జనసేన కూటమి ప్రభుత్వ ఏర్పాటు అనంతరం మహాశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థి క స్వావలంబన, సహకారం చేకూరేలా దీపం పథకం, ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు ప్రయాణం, తల్లికివందనం లాంటి పథకాలను తీసుకువచ్చారన్నారు. అనంతరం మహిళలకు పట్టు వస్త్రాలు, పండ్లు, గాజులు తొడిగి శాస్త్రోక్తంగా సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు లక్ష్మినారాయణమ్మ, కడప పార్లమెంట్ మహిళా అధ్యక్షు రాలు కోట శ్రీదేవి, 41వ వార్డు లక్ష్మిదేవి, 40వ వార్డు లక్ష్మిదేవి, మాజీ కౌన్సిలర్ నూర్జహాన్, 28వ వార్డు లక్ష్మిదేవి, 31వ వార్డు నీలిమా, 36వ వార్డు కృష్ణవేణి, లక్ష్మిదేవి, భానుమతి, 35వ వార్డు అమ్మని, చౌడమ్మ, లక్ష్మి, పాల్గొన్నారు.

## టిడిపి అధికారంలోకి వస్తేనే సంక్షేమం

### తంబళ్లపల్లె అభ్యర్థి జయచంద్రారెడ్డి

మదనపల్లె, మార్చి 7 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజా సంక్షేమం అమలులో ఉంటుందని తంబళ్ళపల్లె నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి తెలిపారు. గురువారం పిటిఎం, ములకలచెరువు మండలాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. గ్రామాల్లో ఆయనకు మహిళలు హారతులతో స్వాగతించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో విసుగుపోయారన్నారు. టిడిపిని ఆదరించి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న వ్యతిరేక విధానాలపట్ల కరపత్రాల ద్వారా ప్రజలకు వివరిస్తున్నామన్నారు. వైకాపా దౌర్జన్యాలకు త్వరలోనే బుద్దిచెప్పే కాలం ఆసన్నమవుతుందన్నారు. చౌడసముద్రం గ్రామంలో నూతనంగా నిర్మించిన నూరామి మసీద్‌ను ప్రారంబోత్సవంలో పాల్గొన్నారు. ముస్లింల మతపెద్దలతో కలసి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చాంద్‌బాషా, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పర్వీన్‌తాజ్, జనసేన ఇన్‌చార్జ్ ఒట్లు సాయినాథ్,మాజీ జడ్పిటిసి కోవైట్ శంకర్, మండల కన్వీనర్ పాలగిరి సిద్దా, కేవిరమణ, వెంకటరమణ, శేఖర్‌నాయుడు, భాస్కర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### ఆర్టీఓ శివలింగయ్య

మదనపల్లె, మార్చి 7 ప్రభాతవార్త :



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ శివలింగయ్య తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ముందుగా గురువారం మహిళలకు డ్రైవింగ్ లైసెన్స్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అంతేకాకుండా వాహనాలు నడిపేటప్పుడు సంబంధించిన రికార్డులను తమవెంట ఉంచుకోవాలన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనదారులు నియమ నిబంధనలు పాటించాలన్నారు. సురక్షిత ప్రయాణమే సంతోషకరమన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.కార్యక్రమంలో మహిళలు, ఆర్టీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలే టిడిపికి లబ్ది

### మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, మార్చి 7 ప్రభాతవార్త :



ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలే తెలుగుదేశం పార్టీకి లబ్ది చేకూరుతుందని మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. గురువారం రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గెలిస్తేనే రాష్ట్ర అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ఆర్‌జె.వెంకటేష్ విద్యార్థి దశనుంచి నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తి అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పఠాన్‌ఖాదర్ ఖాన్, నవీన్‌చౌదరి, రాటకొండ మధుబాబు, గండికోట లోకేష్, విద్యాసాగర్, గుత్తికొండ త్యాగరాజు, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల నియామకంపై కమీషనర్‌కు ఫిర్యాదు

మదనపల్లె, మార్చి 7 ప్రభాతవార్త :

పట్టణంలోని బిటి కళాశాలలో ఉద్యోగుల నియామకంలో కరస్పాండెంట్ చేసిన అవినీతి అవకతవకలపై బహుజన యువసేన అధ్యక్షులు(బివైఎస్) పునిత్ రాష్ట్ర కమీషనర్ డాక్టర్ పోలా భాస్కర్‌కు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా పునిత్ మాట్లాడుతూ బిటి కళాశాలను ప్రభుత్వపరం చేస్తున్న సమయంలో టీచింగ్ అండ్ నాన్‌టీచింగ్ స్టాఫ్‌ను పంపాలని ప్రభుత్వం కోరగా అప్పట్లో కరస్పాండెంట్‌గా ఉన్న వైఎస్.మునిరత్నం ప్రభుత్వ నియమనిబంధనలు విరుద్ధంగా విద్యార్థల లేని వారిని ప్రతిపాదనలు పంపి కళాశాలలో 20సంవత్సరాలుగా పనిచేస్తున్న వారిని పక్కన పెట్టి ఆయనకు తొత్తులుగా వ్యవహరించిన వారికి జాబితాల్లో ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. వీటిపై అనేక సార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోయిందన్నారు. అర్హులకు అన్యాయం జరిగితే సహించేది లేదన్నారు.

## అంతర్జాతీయ ముందస్తు మహిళా దినోత్సవం

మదనపల్లెక్రైం, మార్చి 7 ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మదనపల్లెలోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో ముందస్తు మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. సమాజంలో మహిళలు పాత్ర కుటుంబంలో మహిళ పాత్ర గురించి ప్రిన్సిపాల్ రమాదేవి వివరించారు. ఉన్నత చదువులతో మహిళలు అన్ని రంగాల్లో ఎదగవచ్చున్నారు. వ్యాసరచన, వకృత్వ క్రీడా పోటీలునిర్వహించి గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు.

## బీసీ డిక్లరేషన్ విడుదల చేసిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌కు కతజ్ఞతలు

పీలేరు, మార్చి 07 ప్రభాతవార్తః



ఆంధ్రప్రదేశ్‌లో సగభాగమున్న బీసీలకు పెద్ద పీట వేస్తూ ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడానికి అహర్నిశలు కషిచేస్తున్న తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపి బీసీ సోదరులు హర్షం వ్యక్తం చేశారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పిలుపునకు పట్టణంలోని తెదేపా కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు వసంతరాజు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర బీసీ కార్యదర్శి పురం రామమూర్తి, పోలిశెట్టి సురేంద్ర పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో స్థానిక సంస్థలలో ఉన్న 34 శాతం రిజర్వేషన్లు 24 శాతంకు కుదించి 75వేల కోట్లు సబ్‌ప్లాన్ నిదులు దుర్వినియోగం చేస్తూ వేల కొద్దీ పదవులు దూరం చేసి ద్రోహం చేశారని మండిపడ్డారు. చట్టబద్దంగా కులగణన నిర్వహిస్తూ చంద్రన్న బీమా పథకం ద్వారా రూ.5లక్షల నుంచి రూ.10లక్షలు పెళ్లి కానుక పథకం లో రూ.50వేలు నుంచి రూ.లక్ష పెంచుతూ 50 ఏళ్లకే రూ.4వేలు పెన్షన్ పెంచే విధంగా , రద్దుచేసిన పథకాలు మళ్లీ అమలు చేసి బీసీలకు అన్ని విధాలుగా ఆదుకుని విద్యార్థులకు ఎలాంటి షరతులు లేకుండా ఫీజు రీయంబర్సుమెంటు పునరుద్ధరించి స్టడీ సర్కిల్ విద్యోన్నతి పథకాలు పున: ప్రారంభిస్తారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాన్ విడుదల చేసిన డిక్లరేషన్ తో 153 కులాలకు పైగా ఉన్న బీసీల దశ దిశ మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో అబ్బు, ఆంజి, బాబు, వెంకటేష్, విజయకుమార్, హనీఫ్, క్రాంతి , ఖాదర్, షరీఫ్, చెన్నారెడ్డి, ముని, కాలేషా, శ్రీనివాసులు, హరి, శంకర పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయం

### విద్యార్థి యువజన విభాగాల ఆత్మీయ సమావేశంలో పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి

పీలేరు, మార్చి 07 ప్రభాతవార్తః



రానున్న ఎన్నికల్లో మరోసారి రాష్ట్రానికి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించడమే ధ్యేయమని, విప్లవాత్మక మార్పులతో రాష్ట్రంలో విద్యారంగాన్ని సీఎం జగన్ కొత్త పుంతలు తొక్కించారని పీలేరు ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంఎం కళ్యాణ మండపంలో నిర్వహించిన పీలేరు నియోజకవర్గ విద్యార్థి యువజన విభాగాల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన సుధీర్‌రెడ్డికి విద్యార్థులు యువకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రాథమిక స్థాయి నుంచి పెద్ద చదువుల వరకు విద్యారంగంలో పెద్ద మార్పులును సీఎం జగన్ తీసుకువచ్చారన్నారు. విద్యారంగంలో 57 నెలల కాలంలో కేవలం పథకాల మీద రూ.73వేల కోట్లు ఖర్చుపెట్టడం ఒక చరిత్ర అన్నారు. పేదరికం నుంచి బయటికి రావడానికి చదువు ఒక్కటే అస్త్రమి నమ్మి మానవ వనరుల మీద పెట్టుబడి పెడుతున్నారన్నారు. రూ.12వేల కోట్లు నిధులతో నాడు-నేడుతో పాఠశాలల అభివద్ధి పనులును జగన్ ప్రభుత్వం చేసిందన్నారు. పిల్లలకు ఇచ్చే మంచి ఆహారం నుంచి ఉన్నత చదువులు, ఉద్యోగాల దాకా అన్ని విషయాల్లోను వారి బాగోగులే లక్ష్యంగా నడుస్తోందన్నారు. రాబోయే ఎన్నికల్లో విద్యార్థులు యువకులు తమ ఓటును ఫ్యాను గుర్తుకు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో విద్యార్థి విభాగం రీజినల్ కోఆర్డినేటర్ సుంకర చక్రధర్, యువ నాయకులు పుట్ట వంశీరెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు హేమంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు కడప గిరిధర్‌రెడ్డి పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షులు హబీబ్‌బాషా, జేసీఎస్ కన్వీనర్ ఆనంద్‌బాబు, యువత పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య యోగాంధ్రప్రదేశ నిర్మాణం

పీలేరు, మార్చి 07 ప్రభాతవార్తః



స్థానిక వీఎస్ఎన్ విద్యాసంస్థల్లో ముందస్తుగా మహిళా దినోత్సవాన్ని యోగ సాధకులు వివిధ రకాల యోగాసనా బంగిమలతో మహిళా సాధికారతను చాటడం జరిగిందని షీ సంస్థ అధ్యక్షురాలు పీవీఎస్ లక్ష్మి తెలియజేశారు. గత 20 సంవత్సరాలుగా షీ యోగ విద్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా యోగకు సంబంధించి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పీలేరు పరిసర ప్రాంత ప్రజలు డైరీ సెంటర్‌లో జరుగుతున్న యోగా కార్యక్రమాలకు మరియు ప్రతి శని, ఆదివారాలలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న తరగతులకు హాజరవ్వాలని అలాగే యోగా ఇన్‌స్ట్రక్టర్ కోర్సులో ప్రవేశం పొంది యోగా టీచర్లుగా కూడా తయారయ్యే అవకాశం షీ సంస్థ ద్వారా కల్పిస్తున్నామని తెలియజేస్తూ గత నెలలో వీఎస్ఎన్ స్మార్ట్ కిడ్స్ ఆవరణలో ప్రారంభించబడిన నూతన యోగా కేంద్రంలో మహిళలు అత్యుత్సాహంతో వివిధ రకాల ఆసనాలను ప్రాణాయామాలను ధ్యానాన్ని నేర్చుకోవడం జరిగిందని తెలియజేశారు. వీఎస్ఎన్ విద్యాసంస్థల అధినేత్రి వడ్లమూడి మాధవి మాట్లాడుతూ గత నెల రోజులుగా తమ పాఠశాలలో షీ సంస్థ నిర్వహిస్తున్న యోగ తరగతులు మహిళలందరికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అనేక మందికి ప్రశాంతతను చేకూర్చడమే కాకుండా రకరకాల జబ్బులను తగ్గుముఖం పెట్టే విధంగా వివిధ రకాల యోగాసనాలు ప్రాణాయామాలు చేయించడం జరుగుతుందని యోగా వలన అనేక లాభాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు యోగా సాధన చేసి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండగలరని ముఖ్యంగా మహిళా దినోత్సవం సందర్భంగా గడప గడపకు యోగాను తీసుకువెళ్లేవిధంగా కొన్ని కార్యక్రమాలను చేపట్టబోతున్నామని ఈసందర్భంగా తెలియజేశారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి





వేంపల్లె, మార్చి 7, ప్రభాతవార్త ః

సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వైఎస్ ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ యోగాంజనేయులు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సమాజ సాధికారత, సమానత్వం, అభివృద్ధిలో మహిళల పాత్ర గొప్పదన్నారు. ఐఈఆర్టీ కోఆర్డినేటరు యశోద మాట్లాడుతూ సమాజంలో మార్పు కోసం సమాజ సమస్యలను పరిష్కరించేందుకు మహిళల యొక్క పాత్ర చాలా గొప్పదని తెలిపారు. విభిన్న వ్యాసరచన, వక్తృత్వ, రంగోలి పోటీలను నిర్వహించి విజేతలైన వారికి బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఓబుళరెడ్డి, డాక్టర్ మల్లేశ్వరమ్మ, ఉమెన్ ఎంపవర్‌మెంట్ కోఆర్డినేటరు కిరణ్మయి, శివ, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

**- మహిళలు ఎందులోనూ తీసిపోరు ః**

మహిళలు సమాజంలో ఎందులోనూ, ఎవరితోనూ తీసిపోరని వేంపల్లె ఎంపీపీ లక్ష్మిగాయత్రి అన్నారు. వేంపల్లె వెలుగు కార్యాలంలో గురువారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. వైఎస్ ఆర్‌సీపీ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మెహతాజ్, ఐసీడీఎస్ సూపర్‌వైజరు స్వర్ణలత, నాగరత్న పాల్గొన్నారు.

## మా జోలికొస్తే వైసిపికి రాజకీయ చితిపేర్చడం ఖాయం

### జనసేనపార్టీ మైఫోర్స్ మహేష్



మదనపల్లెక్రైం, మార్చి 7 ప్రభాతవార్త :

పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో స్థానిక విలేకర్ల సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ మంగళగిరిలో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాన్ సిబ్బంది, కార్యాలయ సిబ్బందిపై పోలీసులు, వైసిపి కార్యకర్తల దొంగకేసులు బనాయించి జనసేన పార్టీ శ్రేణుల్ని భయభ్రాంతులకు గురిచేయాలని ప్రయత్నించడం పోలీసులకు సిగ్గుచేటున్నారు. మా జోలికొస్తే వైసిపికి రాబోయే ఎన్నికల్లో చితిపేర్చి సమాది చేయడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ లీగల్‌సెల్ అధ్యక్షులు అమర్‌నారాయణ, మహిళా నాయకురాలు శోభ, నగీన, పార్టీ నాయకులు గోఫి, అప్సర, నాగేంద్ర, దాము పాల్గొన్నారు.

## రాజు హాకీ అకాడమీ క్రీడాకారులకు షూస్ పంపిణీ

రాయచోటి, మార్చి 7, ప్రభాత వార్త :

రాయచోటి పట్టణంలో ఉన్న రాజు హాకీ అకాడమీ క్రీడాకారులకు దాతల సహకారంతో షూస్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం మదనపల్లె రోడ్డు మార్గంలో ఉన్న రాజు స్కూల్ నందు హాకీ పౌండర్ సిఐ చంద్రశేఖర్, ఇండియన్ బ్రాంచ్ హాకీ క్రీడాకారులకు 40 జతల షూలను అందజేశారు. ఈ సందర్భంగా రాజు స్కూల్ ప్రిన్సిపాల్ సదాశివరరెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో క్రీడాకారులకు తోడ్పాటు కలుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు దాతలు సహకారం అందిస్తూ వారిలో చైతన్యం వచ్చి క్రీడలలో మరింత ప్రతిభ కనబరిచేందుకు అవకాశం వుందన్నారు. క్రీడలలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, క్రీడా విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో దాతలు హాకీ కోచ్‌లు నారాయణ, సుబ్బు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎంపీపీ

వీరబల్లి, మార్చి07,ప్రభాత వార్త :



మండలంలోని తాటి గుంటపల్లె పంచాయితీ షికారుపాళెం వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించుటకు గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానాకి ముఖ్య అథిదిగా వీరబల్లి ఎంపీపీ గాలివీటి.రాజేంద్రనాధరెడ్డి హజరయ్యాయరు. ఈ కార్యక్రమంలో బాగంగా ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గడపగడపకు విద్యుత్ సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రజల కోరిక మేరకు స్తానిక నాయకుల సహకారంతో రాష్ట్ర విధ్యుత్ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ఎంపీ మిథున్ రెడ్డికి విన్నవించగా వారు సానుకూలంగా స్పందించి విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేశారన్నారు. ఈ సబ్ స్టేషన్ వేయడం వల్ల సన్న,చిన్న కారు రైతుల లోఓల్టేజ్ సమస్య తీరుతుందని తెలిపారు. ఈ సబ్ స్టేషన్ రూ.3కోట్లూ, 30లక్షల రూపాయలతో యస్‌యల్‌ఆర్ ఇన్‌ప్రా ప్రైవేట్ లిమిటిడ్ సంస్థ కాంట్రాక్ట్ దక్కించుకొని పని ప్రారంభిస్తుందని తెలిపారు. త్వరితగతిన పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.కార్యక్రమంమలో స్థానిక సర్పంచ్ గోపీనాథ్ రెడ్డి, ఎంపీటీసీ పురుషోత్తం రెడ్డి, జిల్లా బిసి సంఘం అధ్యక్షుడు మోడెం నాగభూషణం, ఎంపీటీసీ సుబ్బరామరాజు, సర్పంచ్ నాగిరెడ్డి, సోసైటీ అధ్యక్షుడు రామంజుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామ చంద్రా రెడ్డి, కిషోర్ రెడ్డి, శీతంపేట వెంకట్రాజు, ట్రాన్స్‌కో సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మైదుకూరు మార్చి 7, ప్రభాతవార్త :



ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి కేక్‌కట్ చేసి మహిళా ఉపాధ్యాయులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే జిల్లా ఎస్టియు కార్యదర్షి గోసెట్టి రామమోహన్ మాట్లాడుతూ మహిళలు పురుషులతో పాటు రాజకీయ,ఆర్థిక,సామాజిక రంగాలలో రాణిస్తున్నారని.ఇంకా రాణించాలని అందు సమాజం, ప్రభుత్వం అవకాశాలు కల్పించాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎల్.సూర్యనారాయణ రెడ్డి,మీసాల మునెయ్య,తవ్వా ఓబుళరెడ్డి,పద్మజ,స్వర్ణలత,మాధవిలత,నీరజ,భారతీ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ ఆర్థిక, రాజకీయ సాధికారత సాధించాలి

### - అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులు

కమలాపురం, మార్చి 7, ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా కమలాపురం నగర పంచాయతీ పరిధిలో ఉన్న సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పీజీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం మరియు మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నారీ శక్తి ఫిట్‌నెస్ అంశంపై కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా అడ్వకేట్ చంద్రవదన మాట్లాడుతూ మొదట అంతర్జాతీయ దినోత్సవం శ్రామిక మహిళా దినోత్సవంగా పిలవబడింది. ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. నేడు మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు నిత్యకృత్యమయ్యాయన్నారు. మరో ముఖ్య అతిథిగా సుజన్‌కుమార్ దరియా మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినం అంటే కేవలం కేకులు, చాక్లెట్లు, బహుమతులు ఇవ్వడం మాత్రమే కాదు. అయితే స్త్రీల పట్ల గౌరవం కలిగి మహిళా సాధికారతకు కృషి చేసినప్పుడే నిజమైన మహిళా దినోత్సవమన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.పల్లా కృష్ణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ ఉన్నారని అలాగే ఇప్పటికి కూడా కొన్ని చోట్ల ఉమెన్ ట్రాఫికింగ్ జరుగుతూ ఉందని తెలిపారు. ప్రతి మహిళ ధైర్యంగా వీటిని ఎదుర్కొనాలన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ జూటూరు విజయ్‌కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.పల్లా కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎస్.అశోక్‌కుమార్, సి.అయ్యవారప్ప, మరియు అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి మహోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

రాయచోటి రూరల్, మార్చి 7, ప్రభాతవార్త:



మహా శివరాత్రి పండగ సందర్భంగా రాయచోటిలో ఎస్ఎన్ కాలనీ చెక్ పోస్టు శివానంది సర్కిల్‌లో భక్తులు కొంగు బంగారంగా వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నందు మహా శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగనున్నట్లు ఆలయ ప్రెసిడెంట్ ప్రతిభా జూనియర్ కళాశాల కరస్పాండెంట్, రాయచోటి మానవతా శాఖ ఛైర్మన్ భాజపా సీనియర్ నాయకులు అరమాటి శివగంగిరెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు నటరాజస్వామి తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి గణపతి పూజ శివ దర్శనం, కుంకుమార్చనతో ప్రారంభమై మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ ఉమామహేశ్వర స్వామి కల్యాణోత్సవంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొనదలచిన వారు 516 రూపాయలు ఆలయంలో చెల్లించి రసీదు పొందాలి. అదే విధంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం జరుగును, కార్యక్రమంలో కూడా పాల్గొనదలచిన వారు 300 చెల్లించి రసీదు పొందాలని అరమాటి శివగంగిరెడ్డి అన్నారు.

## ఎన్నికల్లో మీడియా పాత్ర అత్యంత కీలకం - కలెక్టర్

రాయచోటి, మార్చి 7, ప్రభాత వార్త :

ప్రజాస్వామ్యంలో ఎన్నికల సమగ్రతను పాదర్శకత జావాబుదారీతనాన్ని మెరుగుపరచడంలో మీడియా దోహదం చేస్తుంది. రానున్న సాధారణ, పార్లమెంట్ ఎన్నికల్లో మీడియా పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు. గురువారం రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జిల్లాలో త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల్లో మీడియా పోషించాల్సిన పాత్రపై ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కడప డిసిసి బ్యాంకు డిఆర్ ఓఎస్‌డి గుర్రప్ప పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల్లో మీడియా నిర్వహించాల్సిన పాత్రపై పాత్రికేయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సాధారణ, పార్లమెంట్ ఎన్నికల్లో పాత్రికేయులు ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడంలో అత్యంత కీలక పాత్ర పోషించాలన్నారు. తద్వారా భారతీయ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును ఉపయోగించడం ద్వారా సరైన అభ్యర్థి లేదా నాయకుడిని ఎన్నుకోవడంలో ఓటర్లకు సహాయపడగలుతారని చెప్పారు. ఏదైనా వార్తను ప్రచురించే ముందు వాస్తవాలను, వాస్తవిక దృష్టితో వార్తలు ప్రసారం అయ్యేలా మీడియా ముఖ్య భూమిక పోషించాలన్నారు. ఎన్నికల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో చైతన్య పరచడంలో పాత్రికేయులు సహకరించాలని కోరారు. కడప డిసిసి బ్యాంకు డిఆర్ ఓఎస్‌డి గుర్రప్ప మాట్లాడుతూ వార్తా కథనాలు ప్రచురించే ముందు వాస్తవాన్ని తెలుసుకొని ప్రచురించాలన్నారు. రాజకీయ ప్రకటనలు, సోషల్ మీడియా బల్క్ ఎస్ఎంఎస్‌లు, వాయిస్ మెసెజ్‌లు, సినిమా హాల్‌లో ప్రకటనలు, ఈ పేపర్లు, రేడియోలలో ముందుగా ఎంసిఎంసి ద్వారా ధ్రువీకరణ అయిన తర్వాతనే ప్రచురించాలన్నారు.కార్యక్రమంలో జెసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, ఎంసిఎంసి మెంబర్ సెక్రటరీ భరత్‌కుమార్‌రెడ్డి, డిపిఆర్ఓ పురుషోత్తం, కేంద్ర ఫీల్డ్ పబ్లిసిటి అధికారి ధర్మానాయక్, జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి, వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు హాజరైయ్యారు.

## మొల్ల విగ్రహానికి నివాళులర్పించి ఎమ్మెల్యే

బద్వేలు, మార్చి 07 ప్రభాతవార్త :



రామాయణ తొలి తెలుగు కవయిత్రి మొల్ల జన్మస్థలిని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మహా కవయిత్రి మొల్ల సప్త శతాబ్ది జయంతి ఉత్సవాలలో భాగంగా గురువారం మొదటిరోజు గోపవరం సమీపాన ఉన్న మొల్ల మందిరంలోని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళుర్పించారు. తెలుగువారు గర్వించదగిన గొప్ప కవయిత్రి మొల్ల అని కొనియాడారు. అలాగే ఏపీ మొల్ల హరిత రెస్టారెంట్ దుస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అన్ని విధాల అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. అనంతరం కడపకు చెందిన 2వేలకు పైగా నాటక ప్రదర్శనలిచ్చిన కళాకారులు నాగముని మధుబాబును ఎమ్మెల్యే చేతుల మీదుగా మొల్లమాంబ పేరుతో పురస్కారం, నగదు, జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మొల్ల సాహితీపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు మొల్ల సాహితీ సేవలను కొనియాడారు.అనంతరం ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మొల్ల సాహితీపీఠం ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్, కోశాధికారి గుమ్మళ్ల శ్రీనివాసులు, రంగస్థల నటులు మదుబాబు, సంగీతావధాని మదుసూధన, బద్వేలు రవాణాశాఖాధికారి శేఖరరావు, బీసీ సంఘం నాయకులు గురుమూర్తి, రామసుబ్బయ్య పాల్గొన్నారు.

## పేదింటి కల నిజం చేసిన సీఎం జగన్

వేంపల్లె, మార్చి 7, ప్రభాతవార్త ః



రాష్ట్రంలోని ప్రతి పేదింటి కలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిజం చేశారని వేంపల్లె ఎంపీపీ లక్ష్మిగాయత్రి పేర్కొన్నారు. గురువారం వేంపల్లె సచివాలయం1లో జగనన్న కాలనీల్లోని ఇళ్ల స్థలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవరత్నాల్లోని సంక్షేమ పథకమైన అర్హులందరికీ ఇళ్ల ద్వారా పేదవాడికి సీఎం జగన్ అండగా నిలిచారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హతే ప్రామాణికంగా ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించినట్లు వివరించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ విజయం తథ్యమన్నారు.కార్యక్రమంలో ఎంపీటీసీలు కటిక చంద్ర, మణిగోపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు వెంకటేష్, బికారి, బాబయ్య, సచివాలయ కన్వీనరు నసీమ్‌బాసా, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వినియోగదారులు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

పులివెందుల రూరల్, మార్చి 7, ప్రభాతవార్త ః



వినియోగదారులు వారి హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్1 ఆధ్వర్యంలో బుధవారం వినియోగదారుల హక్కులు, బాద్యతల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పీవో డాక్టర్ శ్రీనిత మాట్లాడుతూ నిద్ర లేచింది మొదలు పడుకునే వరకు ప్రతి ఒక్కరుప్రతినిత్యం ఏదో వస్తువులను కొనడం, సేవలను వినియోగించుకోవడం చేస్తుంటారన్నారు. అయితే కొన్ని వస్తువులలో నాణ్యతలోపం కానీ, సేవలలో లోపం కానీ వచ్చినప్పుడు వాటిని గుర్తించి సరిచేసే విధానాలను తెలిసి ఉండాలని వివరించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు వ్యాలిడిక్టరీ ఫంక్షన్ నిర్వహించి సర్టిఫికెట్లు ప్రదానం చేవారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుధీర, సి.బాలనారాయణ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అంబెద్కర్ గురుకుల పాఠశాలలో 1న ప్రవేశ పరిక్ష

లక్కిరెడ్డిపల్లె మార్చి 07,ప్రభాతవార్త:

ఈ నెల 10వ తేదీన అంబెద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 5ం తరగతి మొదటి ఇంటర్మీడియట్లో ప్రవేశపరిక్ష బి.నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ విజయ తెలిపారు.5వ ఇంటర్మీడియట్లో ప్రవేశం కొరకు ధరఖాస్తూ చేసుకున్న విద్యార్థులు 10 తేదీన ఆదివారం స్థానిక గురుకుల పాఠశాలలో 5వ తరగలికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే ఇంతర్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4:50 వరకు పరీక్ష ఉంటుందని ఆమె తెలిపారు.విద్యార్థులు మెరిట్ ప్రకారం పాఠశాలలో ప్రవేశం ఉంటుందన్నారు.కావున విద్యార్థులు ఉదయం అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను చేరుకొని హాల్ టికెట్లు పొందవచ్చు.

## శివనామ స్మరణతో మారుమోగిన మల్లయ్యకొండ

తంబళ్లపల్లె, మార్చి 7, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్ర సమీపంలోని మల్లయ్యకొండ గురువారం శివమాల భక్తుల శివనామస్మరణతో మారుమోగింది. ఉదయం నుంచి తంబళ్లపల్లె నియోజకవర్గంతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి శివమాల భక్తులు ఇరుముడితో భక్తిశ్రద్ధలతో మల్లయ్యకొండకు చేరుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు సమర్పించి ఇరుముడి స్వామి వారికి సమర్పించారు. గుండ్లపల్లి పంచాయతీ దిగువపల్లి శివాలయం నుంచి తరలివచ్చిన శివుని ఊరేగింపు తంబళ్లపల్లె మండల కేంద్రంలో మల్లయ్య దారుల నృత్య ప్రదర్శనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించింది. మల్లయ్య కొండ కింద శ్రీ మల్లికార్జున స్వామి అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమ జరుగుతుందని ఛైర్మన్ బోర్డు ఒరెడ్డివారి కోట రమణారెడ్డి విలేకరులకు తెలిపారు.

## ఎస్ఆర్ఐటీలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 7, ప్రభాతవార్త:




సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో మార్చి 8వ తేదీన మహిళా దినోత్సవం పురస్కరించుకొని గురువారం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ పాండురంగన్ రవి తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా డా.ఎస్.అనురాధ ప్రిన్సిపల్ సీవీ జయలక్ష్మి, అడ్వకేట్ ప్రసంగిస్తూ మహిళలు కుటుంబాలకు పరిమితం కాకుండా నేటి సమాజంలో అన్ని రంగాల్లో ముందున్నారని, పురుషులతో సమానంగా నౌకాదళం, ఎయిర్‌ఫోర్స్, మిలిటరీలలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులకు నిర్వహించిన త్రోబాల్, మ్యూజికల్ ఛైర్స్, రన్నింగ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, అకడమిక్ డీన్ శ్రీనివాసులురెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరంరెడ్డి, హెచ్‌ఓడీలు అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

## డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

కమలాపురం, మార్చి 7, ప్రభాతవార్త:

కడప మరియు అన్నమయ్య ఉమ్మడి జిల్లాలోని ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష ఈనెల అనగా 10వ తేదీ నిర్వహించడం జరుగుతుంది.

## వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

బద్వేలు, మార్చి 07 ప్రభాతవార్త :



వైసీపీ పాలనలో అభివృద్ధి పూర్తిగా శూన్యమైనందని, రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమవుతుందని బద్వేలు తెలుగుదేశం పార్టీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పూలబావి వీధి, మెయిన్ బజార్, పోరుమామిళ్ల రోడ్డు, దర్గావీధి, గొల్ల ఖాజాబావి వీధులలో ప్రజా ఆశీర్వాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో భాగంగా ఆయన ప్రతి ఒక్కరికీ చంద్రబాబు ప్రవేశపెట్టబోయే పథకాలను వివరించారు. అలాగే వైసీపీతీరుతో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో తన దృష్టికి వచ్చాయన్నారు. వైసీపీ పాలనకు చరమగీతం పాడేందుకు రోజులు దగ్గరపడ్డాయన్నారు. అలాగే బద్వేలులో కబ్జాలు అధికమయ్యాయని, వైసీపీ పాలనలో బటన్ నొక్కడం తప్ప మరేది లేదన్నారు. ఆకాశాన్నంటే ధరలతో సామ్యా, మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తాను చూశానన్నారు. బాబు అధికారంలోకి చేపట్టడంతో ఈ సమస్యలన్ని దూరమవుతాయని పేర్కొన్నారు. అలాగే కబ్జా చేసిన భూములను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ అవసరాలకు వినియోగిస్తామన్నారు. ప్రజల హక్కులను కాపాడేందుకు టీడీపీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. వైసీపీకి రోజులు దగ్గర పడ్డాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ తమ ఓటును సైకిల్ గుర్తు పై వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి రోశన్న, బుజ్జి, గురురాజా, గానుగపెంట ఆనంద్, చైతన్య, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి నిత్యపూజ కోన సర్వం సిద్ధం

### ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారుల సమన్వయం

సిద్ధవటం మార్చి 07,ప్రభాతవార్త:



లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజయ్య స్వామి కోనలో మార శివరాత్రి సందర్భంగా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి భారీగా తరలి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లను సర్వం సిద్ధం చేశారు ప్రైవేటు వాహనాలలో వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా సిద్ధవటం ఈద్గా మైదానం వద్ద గురువారం పోలీస్ అధికారుల సమావేశం నిర్వహించుకున్నారు మొత్తం 203 మంది పోలీస్ సిబ్బంది విధులలో ఉండగా వీరిలో ఇద్దరు డిఎస్పీలు ఏడుగురు సిఐలు పదిమంది ఎస్సై పోలీస్ అధికారులను నియమించా రు భక్తులకు దారి పొడవునా అన్నదాన కార్యక్రమాలు విరివిగా జరుగుతుంటాయి సిద్ధవటం మండల తాసిల్దారు మురాషా వలి అన్ని శాఖలను సమన్వయం చేసు కొని నిత్యపూజ కోనలో ఎటువంటి ఇబ్బందులు శివ భక్తులకు కలగకుండా ఇప్ప టికే ఏర్పాట్లు చేశారు నిత్యపూజ కోన ఈవో మోహన్ రెడ్డి చైర్మన్ కొండారెడ్డి శ్రీ నిత్యపూజ కోనలో పంచలింగాల నుండి ఉన్న స్వామి మూల విరాట్ వరకు భక్తులు నడిచే దారి వెంబడి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు స్వామికి తెల్లవారుజామునుండే తదితర పూజలు అనంతరం శివపార్వతుల కళ్యాణం ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగింది.













## నిరుపేదల కోసమే టిడ్కో ఇండ్లు

### వైకాపా ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, మార్చి 7 ప్రభాతవార్త :



నిరుపేదల కోసమే టిడ్కో ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. గురువారం రూరల్ మండలంలోని వెంకప్పకోటనందు టిడ్కో ఇండ్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన నిస్సార్‌అహ్మద్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక రకాల పథకాలను ప్రవేశపెట్టారన్నారు. నవరత్నాల పేరుతో ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుతుందన్నారు. అర్హులైన వారందరికి జగనన్న ఇండ్లతో పాటు టిడ్కో ఇండ్లు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వాన్ని ఆదరించి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ వైకాపా ప్రభుత్వం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, రాష్ట్ర ఖనిజసంపద ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం, వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, మున్సిపల్ కమీషనర్ ప్రమీల, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, కౌన్సిలర్లు,సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,వైకాపానాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానున్నది వైకాపా ప్రభుత్వమే

పులివెందుల, మార్చి 7, ప్రభాతవార్త ః



రానున్నది వైకాపా ప్రభుత్వమే అని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని అంకాలమ్మపేట సచివాలయం, ప్రశాంతినగర్ పరిధుల్లో మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పట్టణ కన్వీనరు డైరెక్టరు గంగాధర్‌రెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ చిన్నప్ప, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టరు నారాయణస్వామి, జేసీఎస్ ఇన్‌ఛార్జి చంద్రమౌళి, కోడిరమణ, మధు, మురలి, సోఫాలవీరా, సంపత్, శ్రీరంజన్‌రెడ్డి, విజయ్, శేషయ్యగౌడ్, మోట రాజ, అరుణమ్మ, పార్వతమ్మ, సుబ్బరత్నమ్మ, బాషా, కేశవ, సురేంద్ర, వేణు, ఇలాహి, బూత్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు

బ్రహ్మంగారి మఠం, మార్చి 07 ప్రభాతవార్త :



జగద్గురువు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మహ శివరాత్రిని పురస్కరించుకుని గురువారం ఉదయం నుంచి ఆలయంలో వీరబ్రహ్మ సుప్రభాతం, నామసంకీర్తనం, ఉపనిషత్ పారాయణం, అభిషేకం, సహస్ర నామార్చాన మధ్యాహ్నం శ్రీ పెద్ద గోవింద స్వామివారి ప్రథమ పుత్రుడు శ్రీ గోవింద స్వామి , వారి ధర్మపత్ని వీరపాపమాంబ ఆరాధన, ద్వార పూజ సాయంత్రం పురాణ కాలక్షేపం రాత్రికి కలశోత్సవం వేద పండితులతో పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ ఫిట్‌పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. బ్రహ్మంగారి ఆలయం విద్యుద్దీపాలంకరణతో ఏర్పాటు చేసి ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు, తదితర వసతులు ఏర్పాటు చేశారు. శుక్రవారం బ్రహ్మంగారి కళ్యాణం ఉంటుందని భక్తులు రావాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## జిల్లా కేంద్ర పోలీసు దళాలు రాక

### - ఎన్నికల నియమావళి పాటించాలి - ఎస్పీ కృష్ణారావు

రాయచోటి, మార్చి 7, ప్రభాత వార్త :



రానున్న ఎన్నికల సమయంలో కేంద్ర పోలీసు దళాలు, జిల్లా పోలీసు సమన్వయంగా పని చేయాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గురువారం జిల్లా కేంద్ర పోలీసు దళం ఎస్ఎస్‌బి కంపెనీ చేరుకున్నది. సార్వత్రిక ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు కేంద్ర పోలీసు దళాలు, జిల్లా పోలీసు సమన్వయంగా పని చేయాలని పేర్కొన్నారు. కేంద్ర పోలీసు దళాలు జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్ కేంద్ర పోలీసు దళాలు, పోలీసు అధికారులకు సార్వత్రిక ఎన్నికల విధులు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితులు, అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు, పోలీసు సబ్ డివిజన్లు గురించి విపులంగా తెలియజేశారు. ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అధికారులు, సిబ్బంది అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమాలుగురించి అవగాహన కల్పించారు.

## నేటి నుండి మాలె పెద్దయ్య స్వామి జాతర ప్రారంభం

చిన్నమండెం, మార్చి 7(ప్రభాతవార్త):



మండలంలోని దేవగుడిపల్లె గ్రామం చింతోళ్లమాలిలో వెలసిన మహిమాన్వితుడుమాలి పెద్దయ్య స్వామి జాతర శుక్రవారం నుండి ప్రారంభం కానుందని దేవరెద్దు పూజారి చింతం శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ప్రతి ఏడాది శివరాత్రి మరుసటి రోజు ఈ జాతర జరుగుతోంది. ఈ సందర్భంగా శివరాత్రి రోజు దేవగుడిపల్లె గ్రామంలో వెలసిన దేవరింటిలో గ్రామస్తులు సాయంత్రం చలగొలమ్మ అను దేవతను కొలువు తెరుస్తారు. అక్కడ రాత్రి కొబ్బరికాయలు కొట్టి మొక్కుకుని జల్లావాండ్లపల్లెలో ఉన్న దేవరెద్దును బ్యాండు వాయిద్యాలు, బాణసంచాలు కాలుస్తూ దేవగుడిపల్లెకు తీసుకొస్తారు. ఆ రాత్రి అక్కడే ఉండి శనివారం తెల్లవారుజామున మాలేకు మెరవణిగా తీసుకెళ్తారు. అప్పటి నుడి జాతర సాయంత్రం వరకు జరుగుతోంది. మొక్కుబడులు ఉన్న వారు జాతరకు వచ్చి మొక్కుకుంటారు. ఇక్కడ ప్రత్యేకంగా సంతానం కలగని వారు దేవరెద్దు వద్ద వరపడతారు. అలా వరపడిన వారిపై దేవరెద్దు దాటుకుని వెళ్తుంది. సంతానం కలిగిన వారు కొత్తగా పెళ్లయిన జంటలు కోనేరులో మునిగి వెళ్లి మొక్కులు చెల్లిస్తారు. ఈ ఉత్సవాలలో బండారు చిదిగే కార్యక్రమానికి జనాలు ఎగబడి వీక్షిస్తారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మండల వాసులే కాక వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు జాతరలో పాల్గొని మొక్కుకుంటారు. అందరికీ దాతలు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తారు. ఆదివారం ఉదయం మాలి నుండి దేవరెద్దు మెరవణిగా బయలుదేరి జల్లావాండ్లపల్లెకు చేరుకోవడంతో జాతర ఉత్సవాలు ముగుస్తాయి. ఆదివారం సాయంత్రం మాలెలో గంగదొడ్డి కార్యక్రమం నిర్వహిస్తారు. అక్కడ మాంసాహారం వడ్డిస్తారు. అక్కడ భోజనం చేఇన వారికి సకల రోగాలు పోతాయని గ్రామస్తులకు నమ్మకం.

## భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారం అనంతపురం గంగమ్మతల్లి

లక్కిరెడ్డి పల్లి,మార్చి 07,ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లె మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో గంగమ్మ ఆలయం విరజిల్లుతోంది.మహా శివరాత్రి పర్వదినం తర్వాత పాల్గొన శుద్ధ పాడ్యమి 11-3-2024 సోమవారం నిండు తిరుణాల 12-03-2024 మంగళవారం మైలు తిరుణాల రెండు రోజులకు ఇక్కడ తిరుణాల ప్రారంభమవుతుంది. అమ్మవారి చెంత ఒరపటితే(సాష్టాంగ నమస్కారం)సంతానలేమి,అనారోగ్యంలాంటి సమస్యలు రావని భక్తుల అపార నమ్మకం.తమ కోర్కెలు తీరిన భక్తులు చాందినీ బండ్లను కట్టుకుని జాతరకు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.పరిసర ప్రాంతాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీగా తరలి వస్తారు పూర్వం గోనేసంచుల వ్యాపారులు ఉండే అనంతపురం జిల్లా నుంచి ఎడ్లబండిలో ప్రస్తుతం జాతర నిర్వహించే స్థలానికి వచ్చేవారట.వారితో పాటు గంగమ్మ తల్లి వచ్చి,పొలం కంచె వద్ద నిలిచిపోయిందని,అమ్మవారి శక్తిని గ్రహించి నిత్య పూజా కార్యక్రమాలు నిరవహిస్తున్నారని ప్రతీతి స్థానికంగా ప్రచారంలో ఉన్న కథను అనుసరించి గొల్లపల్లెకు చెందిన చెల్లు వంశీయులు తనకు పూజలు నిర్వహించాలని అమ్మవారు ఆదేశించిందని,అప్పటి నుంచి వంశపారంపర్యంగా చెల్లు వంశీయులే వారే పూజారులుగా ఉంటున్నారి చెబుతారు.9వ తేదీ రాత్రి గొల్లపల్లి నుండి అమ్మవారిని ఊరేగింపుగా జాతరకు తీసుకొస్తారు తిరుణాల కార్యక్రమాలు...10 చాగలగొట్టపల్లి నుండి బయలుదేరి 11 ఉదయం 6 గంటలకు జాతరలోకి అమ్మవారు చేరుకుంటారు అనంతరం అమ్మవారికి మార్చి10న చాగలగుట్టపల్లెలో అమ్మవారి జాగారం,11న నిండు తిరుణాల,అమ్మవారికి సిద్ధలపూజ,సిరిమాను తిరగడం, సర్వదర్శనం,బోనాలు,చాందినీబండ్ల ఊరేగింపు నిర్వహిస్తారు.12న అమ్మవారిని మాడ వీధులలో ఊరేగించడం,గంగ స్నానాలు,అభిషేకాలతో మైల తిరుణాల ముగుస్తుంది.జాతరకు ఇలా చేరుకోవచ్చు,గంగమ్మ ఆలయం లక్కిరెడ్డిపల్లె మండలం, అనంతపురం గ్రామంలో ఉంది.కడప వరకు రైలు లేదా బస్సుల్లో చేరుకుంటే,అక్కడి నుంచి బస్సులు,ఆటోల్లో వెళ్లొచ్చు.జాతర సందర్భంగా పులివేందుల, రాయచోటి,కడప ఆర్టీసీ డిపోల నుంచి ప్రత్యేక బస్సులుంటాయి.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

మైదుకూరు మార్చి 7, ప్రభాతవార్త :



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మైదుకూరు నియోజకవర్గ సమన్వయ కర్త శెట్టిపల్లె నాగిరెడ్డి మునిసిపాలిటీ పరిధిలోని యపరాపల్లె, వెంకటాపురం,వెంకటాపురం యస్.సి కాలనీలలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించే దిశగా ఆయాశాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మెన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షులు కె.సి లింగన్న,కిట్టు, మహిళా అధ్యక్షురాలు కిరణ్మయి,కుసెట్టి రాయుడు,భూమిరెడ్డి సుబ్బరాయుడు, తదితర వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్‌బీవీఆర్ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

బద్వేలు అర్బన్, మార్చి 07 ప్రభాతవార్త :



పట్టణంలోని వీరారెడ్డి డిగ్రీ కళాశాలలో గురువారం ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ స్త్రీ ఎక్కడ గౌరవింప బడుతుందో అక్కడ దేవతలు కొలువై ఉంటారన్నారు. ఉదయం లేచింది మొదలు అనుక్షణం బంధం కోసం, బాధ్యత కోసం పరితపించేదే మహిళ అన్నారు. బిడ్డల భవిష్యత్తును గురించి ఆలోచిస్తూ వాటి ఎన్నో త్యాగాలు చేస్తుందన్నారు. ఏ దేశము, ఏ జాతి ముందడుగు వేయాలన ఆన స్త్రీమూర్తికి వందనం చేయాల్సిం దేనన్నారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి దొరస్వామి నాయక్, కళాశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వృద్దులకు వస్త్రాలు, తినుబండారాలు వితరణ

బద్వేలు అర్బన్, మార్చి 07 ప్రభాతవార్త :



సగళా వెంకట రమణయ్య మొదటి వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రయుల వసతిగృహంలోని అనాథ వృద్ధులకు వస్త్రాలు, ఫ్రూట్స్ తినబండాలరాలను వారి కు టుంబ సభ్యులు సగళా గోవిందస్వామి, సతీమణి సుబ్బరత్నమ్మ, సుబ్బరాజా, సతీమణి పుష్పవల్లి, సురేష్‌బాబు,సతీమణి సుశీల కుటుంబ సభ్యుల చేతుల మీదుగా పలువురు వృద్ధులకు అందజేశారు. అనంతరం సగళా గోవిందస్వామి బ్రదర్స్ మాట్లాడుతూ తమతండ్రి వర్ధంతి సందర్భంగా ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధులకు తినుబండారాలు, వస్త్రదానం చేయడం జరిగిందని, రాబోయే రోజులలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్, కీర్తిశేషులు సగళాశా వెంకటరమణయ్య

## ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థుల సమక్షంలో టిడిపిలో చేరిన మైనార్టీలు

రాయచోటిటౌన్, మార్చి 7, ప్రభాత వార్త :



రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వలసల ప్రవాహం కొనసాగుతోంది. పట్టణంలోని మైనార్టీ కుటుంబాలు ఎంపి అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యం, ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో గురువారం 30 మైనార్టీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష ఆధ్వర్యంలో 14వ వార్డులోని బూత్ ఇన్‌చార్జి షేక్. ఫజిల్, జావిద్, కిరణ్, హర్షిత్, సాధిక్, రెడ్డిబాష, లోకేతేజ, హనీఫ్, అంజి, ఇర్ఫాన్, రాంప్రసాద్, సిద్దార్థ్, అరబ్‌ఖాన్, రఫీలు టిడిపిలో చేరారు. అయితే వారంతా కుటుంబాలతో సహా వచ్చి పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలపడం విశేషం. ఈ సందర్భంగా రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుకున్న మైనార్టీలు జగన్ ప్రభుత్వం వచ్చాక ఏమేమి కోల్పోయారు గుర్తించాలన్నారు. టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు కార్పొరేట్ రుణాలు, విదేశీ విద్య, దుల్హన్, రంజాన్ తోఫా లాంటి పథకాల ద్వారా మేలు జరిగిందని చెప్పారు. ఎన్నికల ముందు మైనార్టీలకు అనేక హామీలు ఇచ్చిన వైసిపి అధికారంలోకి వచ్చాక వాటిని మరిచిందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆయన కోరారు.

## వైఎస్ఆర్ చేయూత ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి-జెసి

రాయచోటి, మార్చి 7, ప్రభాత వార్త :



పేద మహిళల కోసం ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనకాపల్లి జిల్లా కశింకోట మండలం సిపికాడ నుంచి వరుసగా నాలుగో ఏడాది వైఎస్ఆర్ చేయూత కింద రాష్ట్ర వ్యాప్తంగా 26,98,931 మందికి రూ. 5.060.49 కోట్ల ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలోని 80.931 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 151.75 కోట్లు లబ్దిని మహిళల ఖాతాలలో జమ చేశారు. అన్నమయ్య జిల్లా స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్, డిఆర్‌డిఎ పిడి సత్యనారాయణ, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ వైఎస్ఆర్ చేయూత కార్యక్రమం ద్వారా 45 ఏళ్ల నుండి మధ్య వయసు గల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మహిళలకు ఒక్కొక్కరికి 18,750 రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా వచ్చిన మెగా చెక్కును ఆయన లబ్దిదారులకు అందజేశారు.

## 31 లక్షల మందికి రాష్ట్రంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం చారిత్రాత్మకం

### - ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

చిన్నమండెం, మార్చి 7(ప్రభాతవార్త):



రాష్ట్రంలో 31 లక్షల మంది పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయడం చారిత్రాత్మకమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం చిన్నమండెంలో జరిగిన చిన్నమండెం మండలంలోని 341 మందికి ఇంటి పట్టాల రిజి స్ట్రేషన్ పత్రాల పంపిణీలో జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి శ్రీకాం త్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు. ఇంటి పట్టాలు పొందిన లబ్దిదారులకు ఆ స్థలాలపై సర్వహక్కులను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని దిగువగొట్టివీడు భూముల సమస్యలను పరిష్కరించాలన్నారు. భూములకు చట్టభద్రత కల్పించే పత్రాల మంజూరులో లబ్దిదారుల దగ్గర అధికారులు, సిబ్బంది లంచాలు తీసుకోకూడదని ఆయన హెచ్చరించారు. జగన్‌ను మరోసారి సీఎంను చేసేందుకు ప్రజల ఆశీర్వదించాలిః పేదల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తున్న జగన్‌ను మరోసారి సీఎంను చేసేందుకు ప్రజల ఆశీర్వదించాలని జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డి కోరారు. అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటీసీలు, హౌసింగ్ లబ్దిదారులు, ప్రజలు పాల్గొన్నారు.













